క్లుప్తంగా...

మంత్రి హరీశ్‌రావు పరామర్శ



రసూల్‌పురా : ఇటీవల బ్రెయిన్‌స్ట్రోక్‌తో మృతి చెందిన తెలంగాణ ఉద్యమ నేత, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు బి. ప్రభాకర్ కుటుంబస భ్యులను మంత్రి టి. హరీష్‌రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలు శుక్రవారం పరామర్శిం చారు. కంటోన్మెంట్ బాలంరాయి ప్రభాకర్ నివాసానికి హరీష్‌రావు, ప్రభాకర్ రెడ్డిలు చేరుకుని ప్రభాకర్ సతీమణి, బోర్డు మాజీ సభ్యురాలు అనితను, వారి కుటుంబాన్ని ఓదా ర్చారు. అన్ని విధాలా అండగా ఉంటామని గొప్ప ఉద్యమకారుడిని, ప్రజల నాయకుడిని కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు.

మాజీ మేయర్‌ను కలిసిన నాయకులు

లాలాపేట: తార్నాక డివిజన్ లాలాపేటలో త్వరలో నిర్వహించతలపెట్టిన బొడ్రాయి ప్రతిష్టా పన పండుగ నేపథ్యంలో నిర్వహణ కమిటీ స భ్యుల బృందం శుక్రవారం మాజీ మేయర్ బం డ కార్తీకరెడ్డిని ఆమె నివాసంలో మర్యాదపూ ర్వకంగా కలిశారు. కార్యక్రమ నిర్వహణకు స హ కరించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పం దించిన మాజీ మేయర్ కార్తీకరెడ్డి మాట్లాడుతూ అన్ని విధాలుగా సహకరిస్తామని అన్నారు.

తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం

అమీర్‌పేట్: కళామందిర్ అధినేత చల్వాది నాగ వెంకట కనకదుర్గా ప్రసాద్ పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం అమీర్‌పేట్‌లోని కేఎల్‌ఎం స్టోర్ వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తలసేమి యా వ్యాధిగ్రస్తుల కోసం ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శిబిరం లో 220 మంది ఉద్యోగులు రక్తదానం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 170 మంది పలు పరీక్షలు చేయించుకున్నారు. పరీక్ష లు నిర్వహించుకున్న వారికి అవసరమైన మందు లను ఉచితంగా పంపిణీ చేశారు.కేహెచ్. ప్రసాద్, ఉదయ్, సురేష్, ఎ.ప్రసాద్ పాల్గొన్నారు.

ఓయూ పాలనా భవనం ఎదుట ప్రొఫెసర్ అన్సారీ ఆందోళన

లాలాపేట: రిటైర్మెంట్ పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయడంతో పాటు సర్వీసు బెనిఫిట్స్‌ను ఇవ్వాలని కోరుతూ గత రెండు రోజుల నుంచి ప్రొఫెసర్ అన్సారీ ఓయూ పాలనా భవనం ఎదుట ఆందోళన చేస్తున్నారు. ఈ మేరకు రెం డవ రోజు శుక్రవారం అన్సారి ఆందోళనకు ఓయూ ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాలు మద్దతు తెలిపాయి.

అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

ఉజ్జయినీ మహంకాళి ఆలయం వద్ద భక్తజనసందోహం





రాంగోపాల్‌పేట్: సికింద్రాబాద్ ఉజ్జయినీ మహం కాళి అమ్మవారి ఆషాఢ బోనాల్లో భాగంగా శుక్ర వారం పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకు న్నారు. ఈ నెల 9,10వ తేదీల్లో అమ్మవారి బోనాల జాతర ఉండగా దానికి ముందు వచ్చే శుక్రవారం మినీ జాతరగా భక్తులు బావిస్తారు. ఆదివారం అమ్మవారిని దర్శించుకునేందుకు వీలుకాని భక్తులు శుక్రవారమే అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు, బోనాలు సమర్పించేందుకు పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి వచ్చారు.

- భక్తుల రాకతో జాతర కోలాహలం కనిపించిం ది. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శిం చుకునేందుకు రావడంతో క్యూలైన్‌లో దేవా లయం నుంచి పోలీస్ స్టేషన్ వరకు బారులుతీ రారు.
- దేవాలయంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడింది. మరికొంత మంది భక్తులు మేళతాళాలు, డప్పుల దరువులతో వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు.
- ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల జాతర తో



ఉజ్జయినీ మహంకాళి అమ్మవారు

సందడి కొనసాగింది. ఆలయ ఈవో గుత్తా మనోహర్‌రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు, మహంకాళి పోలీసులు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టారు.

- భక్తులకు శ్రీ ఉజ్జయినీ మహంకాళి, మాణిక్యా లమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఉదయం ప్రసాదాలు పంపిణీ చేశారు. ఉదయం 6 గం టల నుంచి 11 గంటల వరకు ప్రసాదాలు, అటు తర్వాత అన్నదాన కార్యక్రమాన్ని చేప ట్టారు. సుమారు 15 వేల మంది భక్తులు ప్రసా దాలు, అన్నదానం స్వీకరించారు.
- కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, డీఐజీ సుమతిలు పాల్గొని భక్తులకు పంపిణీ చేశారు. నిర్వాహకులు కటారి మహే ష్, మురళి కృష్ణ, రమణ, నవీన్, ప్రవీన్ యాదవ్, భూషణ్, నరేష్, ప్రశాంత్, శరత్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.
- అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయ కులు మర్రి శశిధర్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే రాంగోపాల్‌పేట్ కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ అమ్మవారికి పూజలు చేశారు.



రాంగోపాల్‌పేట్ కార్పొరేటర్ చీర సుచిత్ర పూజలు

సత్వర సేవలందించేందుకే వార్డు కార్యాలయాలు



కాలనీలో అధికారులతో మాట్లాడుతున్న మంత్రి తలసాని

అమీర్‌పేట: ప్రజలకు సత్వర సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రతి డివిజన్‌లో వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేశామని మంత్రి తలసాని శ్రీనివాస్‌యా దవ్ అన్నారు. శుక్రవారం అమీర్‌పేట డివిజన్‌లోని బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం వెనకాల ఉన్న శ్రీరాంనగర్‌లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలను మంత్రికి వివరించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకు మారి, జోనల్ కమీషనర్ రవికిరణ్, హరి శంకర్ పాల్గొన్నారు.

విజయ సంకల్ప సభను జయప్రదం చేయండి



సమావేశంలో పాల్గొన్న బీజేపీ నేతలు

సికింద్రాబాద్: వరంగల్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్‌లో జరుగనున్న విజయ సంకల్ప సభకు సికింద్రాబాద్ అసెంబ్లీ నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వెంకటర మణి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం నామా లగుండులోని బీఎస్‌ఆర్ గార్డెన్స్‌లో అసెంబ్లీ కన్వీ నర్ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెం కటరమణి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రూ. 6,100 కోట్ల విలువైన వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు వరంగల్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ గ్రౌండ్‌లో విజయ సంకల్ప సభ వేదికగా పునాది రాయి వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ అసెంబ్లీ నుంచి రెండు వేల మంది కార్యకర్తలు బయలుదేరను న్నారని తెలిపారు. సమావేశంలో బీజేపీ నేతలు రవిప్రసాద్ గౌడ్, బండపల్లి సతీష్, కనకట్ల హరి, వీరన్న, ప్రభుగుప్త, శారద, దిలీప్, అంబాల రాజు, రాముపర్మ, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

సొంతనిధులతో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం



శ్రీలంకబస్తీలో సమస్యలు తెలుసుకుంటున్న శ్రీ గణేష్

రసూల్‌పురా: రసూల్‌పురాలోని శ్రీలంక బస్తీలో సొంత నిధులు వెచ్చించి నూతనంగా డ్రైనేజీ పైపు లైను అభివృద్ధి చేసి సమస్యను పరిష్కరించనున్నట్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీ గణేష్ హామీఇ చ్చారు. కంటోన్మెంట్ నియోజకవర్గం రెండవ వార్డు రసూల్‌పురాలోని మజీద్ ఈ ఇలాహి సిక్కుల గల్లీ, శ్రీలంక బస్తీల్లో శుక్రవారం శ్రీ గణేష్ పర్యటించి స్థానికులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకు న్నారు.డ్రైనేజీ మురుగునీరు రోడ్లపైకి చేరుతోందని, నల్లాల ద్వారా కలుషిత తాగునీరు సరఫరా అవుతోం దని, విద్యుత్ లో- హై ఓల్టేజ్ సమస్య కారణంగా షార్ట్‌సర్క్యూట్ జరిగి ఇళ్ళల్లోని ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో స్థానికులు మల్లేష్, సిద్దు గోపాల్, ఆరిఫ్, ఇమ్రాన్, లక్ష్మి, బస్తీల ప్రజలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పూజలు



శతకోటి లలితా సహస్రనామ పారాయణ మహాయజ్ఞంలో పాల్గొన్న మహిళలు

చిలకలగూడ : నామాలగు ండు కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం లో గురుపూజ వారోత్సవా లలో భాగంగా శుక్రవారం శతకోటి లలిత సహస్రనామ పారాయణ మహాయజ్ఞాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. ఆలయ చైర్మన్ నోముల ప్రకాశరావు, ఇందిరాదేవి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. నోముల ప్రకాశరావు మాట్లాడుతూ గురుపౌర్ణమి వారోత్సవాల ముగింపు ఈనెల 8వ తేదీ శనివారం నిర్వహించనున్నామని, స్వామివారి కల్యాణోత్సవంతోపాటు తిరుమల తిరుపతి దేవస్థానం సహాయసహకా రాలతో పలు ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. టీటీడీ ప్రాజెక్ట్ అసిస్టెంట్ హరినాథ్, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, ప్రవచనకర్త డాక్టర్ అనంతలక్ష్మి, టీటీడీ ప్రతినిధులు సుధీర, ఆచం ట రాజేశ్వరి, రాధసుబ్బారావు, రమాదేవిలను ఘనంగా సన్మానించారు.

శాకంబరీగా అమ్మవారు



సనత్‌నగర్: బేగంపేట్ మయూరిమా ర్గ్‌లోని శ్రీ మహాలక్ష్మీ నల్ల పోచమ్మ దేవాలయం లో అమ్మవా రికి భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఆషాఢమాసం సం దర్భంగా అమ్మవారిని వివిధ కూరగా యలతో అలంకరించారు. ఈ కార్యక్ర మంలో దేవాలయ ఫౌండర్ చైర్మన్ గౌరపల్లి లక్ష్మణ్, వైస్ చైర్మన్ గౌరపల్లి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొ న్నారు. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు

భవిష్యత్ భారతం యువతదే

కంటోన్మెంట్: యువత ఆధునిక పోకడలకు అనుగుణంగా మార్పులను అవగాహన చేసుకుంటూ ముందుకు సాగాలని తెలం గాణ ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిశాంక్ అన్నారు. కంటోన్మెంట్ పరిధి లో యువతతో నిర్వహిస్తున్న 'కేఫ్ పాలిటిక్స్'లో భా గ ంగా శుక్రవారం ఐదోవార్డు పరిధిలోని స్టాప్ అండ్ గో బేకరీ ఆవరణలో సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక శాతం యువత భార తదేశంలోనే ఉందని, రాబోయే రోజుల్లో భారత్ ప్రపంచ శక్తిగా ఎదిగే అవకాశముంద న్నారు. యువత రాజకీయాల పట్ల కూడా అవగాహన పెంచుకుంటూ, తగిన విధంగా భాగస్తులు కావాలన్నారు.

దేశంలో 50వేల కోట్ల టర్నోవర్‌తో అట్టడబ్బాల పరిశ్రమ

సనత్‌నగర్: భారతదేశంలో క్రుగేటెడ్ (అట్టడబ్బా ల) పరిశ్రమ ఏడాదికి రూ.50వేల కోట్ల వ్యాపా రం కొనసాగుతుందని, అది తెలంగాణాలో సుమారు రూ.2500 కోట్లు ఉంటుందని ఇంటర్నేషనల్ క్రుగే టెడ్ కేస్ అసోసియేషన్ వైస్ చైర్మన్ ఎంఎల్ అగర్వాల్ అన్నారు. హోటల్ కాకతీయలో రెండు రోజుల పాటు జరుగనున్న క్రరూపాక్ సమ్మిట్-2023 శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ సమావేశం అట్టడబ్బాల తయా రీదారుల చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయి అని ఇక్కడే 2027లో జరుగబోయే అంతర్జాతీయ సమ్మి ట్‌కు సంబంధించిన ఏర్పాట్లు ఖరారవుతాయని చెప్పారు. ఇది ద్వైవార్షిక సమావేశమని దీనిలో ప్రపం చ వ్యాప్తంగా ఉండే నిపుణులందరూ ఉమ్మడి ప్రయో జనాల కోసం సమావేశం అవుతారని చెప్పారు. ఎఫ్‌సీబీఎం ప్రెసిడెంట్ వినీత్ జైన్ తదితరులు హాజ రయ్యారు. ఈ సందర్భంగా 20 మంది ఎగ్జిబిటర్లతో కూడిన ప్రదర్శనను వినీత్ జైన్ ప్రారంభించారు.

ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బౌద్ధనగర్: సామాజిక మానవతా ఉద్యమాలతో గత 29 ఏళ్లుగా తెలుగు నేలను పునీతం చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఉందని ఎంఎస్పీ జాతీయ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ రాగటి సత్యం మాదిగ పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పార్శిగుట్ట ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో డప్పు మల్లికార్జున్ అధ్యక్షతన ఆవిర్భావ దినోత్సవం, మం ద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న రాగటి సత్యం మాదిగ ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరిం చారు. సమాజంలో నెలకొని ఉన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను రూపుమాపి సమానత్వం సాధించడమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ గమ్యమని పేర్కొన్నారు. ఎంఎస్పీ నాయకులు అరుణ్ కుమార్, పవన్, వీఎస్ రాజు పాల్గొన్నారు.

ఉమ్మడి పౌర స్మృతి సదస్సును విజయవంతం చేయాలి

లాలాపేట: ఓయూ ఆర్ట్స్ కళాశాల న్యూ సెమినార్ హాల్లో ఈనెల 10న ఉదయం 11 గంటలకు నిర్వహించతలపెట్టిన ఉమ్మడి పౌర స్మృతి సదస్సును విజయవం తం చేయాలనీ ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవినాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఓయూలో ఆవిష్కరించారు.

హాస్పిటల్ ఏర్పాటు చేసే వరకు ఆందోళన చేస్తాం

లాలాపేట: చేయి చేయి కలుపుదాం భవిష్యత్ తరానికి హాస్పిటల్ నిర్మిద్దామం టూ ఓయూ మాణికేశ్వర్‌నగర్ అఖిల పక్షం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరా హార దీక్షలు 95వ రోజుకు చేరాయి. శుక్రవారం నాటి దీక్షలను కాంగ్రెస్ నాయ కులు ఆలకుంట లింగయ్య, వేముల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు ఓర్సు కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరం నడిబొ డ్డున ప్రాథమిక ఆరోగ్యం ఏర్పాటు చేయాలనీ కోరుతూ గత 95 రోజులుగా దీక్ష చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అన్నారు. అయినా సరే హాస్పిటల్ ఏర్పాటు అయ్యేదాక తమ ఆందోళన విరమించేది లేదన్నారు.

దోమల నియంత్రణకు అమెరికా సంస్థతో కలిసి పరిశోధన

లాలాపేట: దోమల వల్ల కలిగే వ్యాధుల భారాన్ని తగ్గించి మానవాళికి దోమల బెడద నుంచి విముక్తి కల్గించే దిశగా తమ పరిశోధనలు జరుగుతున్నాయని ఓయూ జంతుశాస్త్ర అధ్యాపకులు, ఓఎస్డీ ప్రొఫెసర్ రెడ్యానాయక్ తెలిపారు. ఈ మేరకు ఈయన గత కొంత కాలంగా దోమల నియంత్రణ, వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధులపై అమెరికాలోని ఫ్లోరిడా సెయింట్ ఆగస్టీన్ పరిశోధన కేంద్రంతో కలిసి పరిశోధనలు చేస్తున్నారు. అనస్తీసియా దోమల నియంత్రణ ప్రాంతంలో మూడు నెలల పాటు ఇతర శాస్త్రవేత్తలతో కలిసి ప్రొ. రెడ్యానా యక్ పరిశోధనలు చేస్తున్నారు.

దివ్యాంగులకు తగిన సహకారం : సీఈఓ

కంటోన్మెంట్: దివ్యాంగుల సంక్షేమానికి కంటోన్మెంట్ తరఫున అవసరమైన సహకారాన్ని అందజేస్తామని సీఈఓ మధుకర్ నాయక్ అన్నారు. అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యం లోని ప్రతినిధుల బృందం శుక్రవారం సీఈఓ కలిశారు. ఈ సందర్భంగా కం టోన్మెంట్ పరిధిలోని దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్ర మంలో అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర ఉపాధ్య క్షులు శివరాత్రి రాజయ్య, శ్రీనివాస్,మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఎల్లమ్మ కల్యాణోత్సవం

కంటోన్మెంట్: న్యూ బోయినపల్లి నందమూరి నగర్ లోని శ్రీ పోచమ్మ దేవా లయంలో ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. బోర్డ్ మాజీ సభ్యుడు పాండుయాదవ్, విద్యావతి దంపతులు భక్తులతో కలిసి కళ్యా ణోత్సవంలో పాల్గొని పూజలు చేశారు.

బోనాల నిధుల జాడేదీ?

- ఆలయాలెక్కువ.. నిధులు తక్కువ
- మెజారిటీ నిధులు సికింద్రాబాద్, సనత్‌నగర్‌కే..
- కంటోన్మెంట్ పట్ల వివక్షపై స్థానికుల ఆవేదన



బోయిన్‌పల్లిలోని ఏడుగుళ్ల దేవాలయం

కంటోన్మెంట్: ప్రభుత్వ పథకాల అమలులో అన్నింటా ఆఖరులో ఉండే కంటోన్మెంట్లో బోనాల నిధుల విషయంలో వివక్ష తప్పడం లేదు. స్థానిక ఎమ్మెల్యే సాయన్న మరణంతో కంటోన్మెంట్‌కు విడుదల చేసే నిధుల విషయంలో అడిగే వారే కరువయ్యారు. అధికా రుల దయాదాక్షిణ్యాలపైనే ఆధా రపడాల్సిన దుస్థితి నెలకొంది. సమీప నియోజకవర్గాల్లో ఈ పాటికే బోనాల నిధుల విడుదల, పంపిణీ కొనసాగు తోంది. కంటోన్మెంట్‌లో మాత్రం నిధుల జాడేలేదు. కంటో న్మెంట్‌లో పోలిస్తే తక్కువ సంఖ్యలో ఆలయాలున్న సనత్‌నగర్‌లో మూడు నాలుగు రెట్లు, సికింద్రాబాద్‌కు రెట్టింపు నిధులు ఇవ్వడం గమనార్హం.

గుడులు ఎక్కువ...

మిలటరీ ఆంక్షల నేపథ్యంలో నగరీకరణ అంతంత మాత్రం గానే ఉండే కంటోన్మెంట్ పరిధిలోని మెజారిటీ ప్రాంతాల్లో నేటికీ గ్రామీణ వాతావరణం ఉంటుంది. ఈ నేపథ్యంలో గ్రామదేవతల ఆలయాల ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. చారిత్రాత్మకమైన బోయిన్‌పల్లి ఏడుగుళ్ల దేవాలయం, బొ ల్లారంలోని తోట ముత్యాలమ్మ, లాల్ బజార్ మహంకాళీ, బాలంరాయి దండు మారమ్మ, కార్ఖానా మహంకాళీ ఆల యాలకు ఏడాది పొడవునా పెద్ద సంఖ్యలో భక్తులు దర్శిం చుకుంటూ ఉంటారు. వీటితో పాటు వార్డుల వారీగా 190కి పైగా అమ్మవారి ఆలయాలు ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బోనాల నిధుల పంపిణీ చేప ట్టడంతో ఆయా దేవాలయాల కమిటీ తరఫున నిధుల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. తొలి విడతలో కనిష్టం గా రూ.10 వేల చొప్పున దేవాలయాలకు నిధులు ఇస్తూ వచ్చారు.

నిధులు తక్కువ..

కంటోన్మెంట్‌తో పోలిస్తే సమీప నియో జకవర్గాలైన సికింద్రాబాద్, సనత్‌నగ ర్‌లో తక్కువ సంఖ్యలో ఆలయాలు తక్కువగానే ఉన్నాయి. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో 113 మాత్రమే ఉండగా, రూ.1.67 కోట్ల బోనాల నిధులు మంజూరు చేశారు. ఇక సికిం ద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని 185 ఆలయాలకు రూ.1.05 కోట్లు విడుదల య్యాయి. కంటోన్మెంట్ విషయానికి వస్తే ఈ ఏడాది ఇప్ప టికీ నిధులు మంజూరు కాలేదు. అయితే గతేడాది మాత్రం 177 ఆలయాలకు కేవలం రూ.48.81 లక్షల నిధులు ఇచ్చారు. మొత్తం రూ.2.67 కోట్లు విడుదల చేయాలం టూ దివంగత ఎమ్మెల్యే సాయన్న సిఫారసు చేసినప్పటికీ కేవలం రూ.48 లక్షలు ఇవ్వడం గమనార్హం. ఈ సారి ఎమ్మెల్యే కూడా లేకపోవడంతో దేవాలయాలకు నిధులు ఇప్పించే బాధ్యత ఎవరిదో కూడా అర్థం కావడం లేదు.

ఏడింటికి మినహా..

కంటోన్మెంట్‌లో చారిత్రక, ప్రతిష్టాత్మక గుడులకు సైతం తక్కువ సంఖ్యలో నిధులు ఇస్తున్నారని ఆయా గుడుల నిర్వాహకులు వాపోతున్నారు. బోయిన్‌పల్లిలోని ఏడుగుళ్ల దేవాలయానికి మాత్రమే అధికంగా రూ.75వేలు మం జూరు చేశారు. దీనిపై ఎమ్మెల్యే అసమ్మతి వ్యక్తం చేయడం తో రూ.2 చివరకు రూ.2 లక్షలు ఇచ్చారు. ఇక నియోజక వర్గ వ్యాప్తంగా ఏ ఆలయానికి కూడా గరిష్టంగా రూ.50వేలు కూడా ఇవ్వకపోవడం పట్ల ఆలయాల నిర్వా హకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండాలి

అమీర్‌పేట : విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని అసిస్టెంట్ కమిష నర్ ఆఫ్ పోలీస్ జి.శంకర్‌రాజు అన్నారు. బేగం పేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, షీటీం సం యుక్త ఆధ్వర్యంలో అమీర్‌పేట ధరం కరం రోడ్డులోని దీప్తిక ఒకేషనల్ జూనియర్ కళాశా లలో శుక్రవారం రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిబం ధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. నిబంధనలు పాటించని కారణంగా వాహనదారులు ప్రమాదాల బారిన పడుతు న్నారని తెలిపారు. యువతీ,యువకులు వాహ నాలను వేగంగా నడపరాదని సూచించారు.రహ దారులపై క్రమశిక్షణగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో షీటీం సబ్ ఇన్‌స్పెక్టర్ సిద్దారెడ్డి,చె న్నారెడ్డి, టీటీఐ ఎస్సై సైయ్యద్ వికారుద్దీన్, ప్రిన్సిపాల్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ చేసేదాకా పోరాటం ఆగదు

కంటోన్మెంట్: ఎస్సీ వర్గీకరణ జరిగే దాకా తమ పోరాటం ఆగదని ఎమ్మా ర్పీఎస్ కంటోన్మెంట్ ఇంచార్జ్ ఇటుక శ్రీకిషన్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పుర స్కరించుకుని నియోజకవర్గ వ్యాప్తం గా అన్ని వార్డుల పరిధిలో పెద్ద ఎత్తు న వేడుకలు నిర్వహించారు. బాపూజీ నగర్‌లో నిర్వహించిన వేడుక ల్లో పా ల్గొన్న శ్రీకిషన్ మాట్లాడుతూ ఎమ్మా ర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో వర్గీకరణ కోసం తాము అలుపెరగని పోరాటం చేస్తున్నామని అన్నారు. అజిత్ వాలీ మ్కీ, మంద మధుకర్, బ్యాగరి నర్సిం హ పాల్గొన్నారు.

సత్యాన్ని, ధర్మాన్ని నమ్ముకోవాలి

లాలాపేట: సత్యాన్ని, ధర్మాన్ని, న్యాయాన్ని నమ్ము కుంటే ప్రతి న్యాయ విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదుగుతారని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏ ఎస్ నరసింహ అన్నారు. శుక్రవారం ఓయూ లా కళాశాల డీన్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ ఆధ్వ ర్యంలో అరోరా న్యాయ కళా శాల విద్యార్థులు సుప్రీం కోర్టును సందర్శించారు. ఇం దులో భాగంగా జస్టిస్ ఏ ఎస్ నరసింహను ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలి సారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

సికింద్రాబాద్: అనారోగ్య కారణంగా రైలు కిందపడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సికింద్రాబాద్ జీఆ ర్పీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన ప్రకారం. ఘట్కేసర్‌కు చెందిన జి. రా జేందర్ (37) గ్యాంగ్‌మెన్(ట్రాక్‌మెన్)గా పని చేస్తున్నాడు. అయితే అనారోగ్య స మస్యల కారణంగా కొంత కాలంగా తీవ్ర మనోవేదనకు గురైన రాజేందర్ శుక్రవారం ఉదయం ఘట్కేసర్ - చర్లపల్లి రైల్వే స్టేషన్ల మార్గం మధ్యలో ని పట్టాలపై రైలు కిందపడి ఆత్మ హత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు.